అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 358 | గురువారం 4 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# 'మచ్చా రామలింగారెడ్డి'కు సనాతన 'దత్త బంధు' బిరుదు!



- దత్త జయంతి సందర్భంగా బిరుదు ప్రధానం చేసిన శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానందతీర్థ స్వామీజీ
- రూ. లక్ష నగదుతో పాటు జ్ఞాపిక అందజేత
- దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేసిన 21 మందికి బిరుదులు ప్రధానం
- సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం
- నేటి యువతలో దేశభక్తి పెంపొందించాలి
- శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి మైసూర్ డిసెంబర్ 4**

ప్రపంచ దేశాల్లో మన సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని మన అందరము సనాతన ధర్మం కోసం పనిచేయాలని దేశంలో నేటి యువతలో దేశభక్తిని పెంపొందించాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ పిలుపునిచ్చారు మైసూర్ దత్త పీఠం నందు నాలుగు రోజులపాటు దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మైసూర్ లోని దత్త పీఠంలో హనుమాన్ జయంతి దత్త జయంతి సనాతన ధర్మానికి విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖులను దత్త పీఠం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి సనాతన దత్త బంధువు పేరుతో దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి అవార్డులను బిరుదులను ప్రదానం చేశారు సనాతన ధర్మం కోసం పనిచేస్తున్న హిందూ ధర్మం కోసం కృషి చేస్తున్న కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు రాయలసీమ తదితర ప్రాంతాలకు చెందిన వారికి బిరుదులనుప్రధానం చేశారుఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి బిరుదులు ప్రధానం చేయడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఈ సాంప్రదాయాన్ని దత్త పీఠం కొనసాగిస్తుందని సమాజం పట్ల అందరూ కలిసికట్టుగా పనిచేయాలని దత్తపీఠం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దత్తాత్రేయుని లీలలు ప్రచారం చేయాల్సిన - మిగతా2లో










# మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాలు



**చిత్తూరు**

డివిజనల్ డెవలప్‌మెంట్ (డీడీఓ) ఆఫీసుల ద్వారా సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమంతో పాటు, అభివృద్ధిని గ్రామీణ ప్రజలకు పారదర్శకంగా అందించడానికి డివిజనల్ డవలప్మెంట్ (డీడీఓ) కార్యాలయాలు వారధిలా పని చేస్తాయని అన్నారు. పాలనను సులభతరం చేసేలా, క్షేత్రస్థాయిలో వేగంగా కార్యకలాపాలు నిర్వహించేలా ఈ కార్యాలయాలు పని చేస్తాయన్నారు. ఒకేసారి రాష్ట్రంలో 77 డీడీఓ కార్యాలయాలను ప్రారంభించడం శుభ సంకేతమని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేలా, నూతన మార్పులతో జీవో నంబరు 57, 58ను అనుసరించి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డీడీఓ కార్యాలయాలను వర్చువల్ పద్ధతిలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చిత్తూరు నుంచి గురువారం - మిగతా3లో

# యువతలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు యువజనోత్సవాలు




**ఈ నెల 18,19,20 తేదీల్లో రాష్ట్ర యువజనోత్సవాలు**

**యువజన సేవల శాఖ కమిషనర్ భరణి**

**(అంకుశం, చిత్తూరు, డిసెంబర్ 4):**

యువతలో నిక్షిప్తమైన నైపుణ్యాలను వెలికితీయడమే యువజన మహోత్సవం యువ -2025 లక్ష్యమని యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్. భరణి తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్ర యువజన మహోత్సవం యువ-2025 నిర్వహణపై గురువారం స్థానిక ఇందిరా గాంధీ - మిగతా2లో

# ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు



- 6 కంపెనీలకు ఎస్ఐపీబీ ఆమోదం
- పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి
- నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలి
- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం
- 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం
- రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి.

**అమరావతి**

ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాల కింద ఆరు కంపెనీలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. పెట్టుబడులపై పోర్టల్ ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని నిర్ణయించారు. నిర్ణీత కాలపరిమితిలో ఎంవోయూల అమలుకు వీలుగా చర్యలు చేపట్టాలని తీర్మానించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 13వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. సీఐఐ సదస్సు, అంతకుముందు ఒప్పందాల్లో 50శాతం మేర ప్రక్రియ మొదలైనట్లు తెలిపారు. "విశాఖ పరిధిలో రూ.1.69 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రక్రియ మొదలైంది. అమరావతి పరిధిలో రూ.87 వేల కోట్లు, తిరుపతి పరిధిలో రూ.73 వేల కోట్ల పెట్టుబడులకు ప్రక్రియ మొదలైంది. తాజా సమావేశాల్లో రూ.8.29 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. 45 రోజుల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం. రూ.13.25 లక్షల కోట్లకు సంబంధించి ఎంవోయూలు జరిగాయి.

# బాబు 19 నెలల పాలన.. 17 ప్రకృతి విపత్తులు

- ఏపీలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేరు
- 18 ఏళ్లు నిండిన ప్రతి చెల్లెమ్మకూ నెలనెలా ఇస్తామన్న రూ.1500 ఏమైంది?
- కూటమి పాలనలో రైతుల జీవితాలు ఛిన్నాభిన్నం
- వైఎస్సార్‌సీపీ హయాంలో హక్కుగా ఉచిత పంటల బీమా
- చంద్రబాబు పాలనలో ఉచిత పంటల బీమా పేరిట మోసం
- మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**అమరావతి**

చంద్రబాబు 19 నెలల పాలనలో 17 ప్రకృతి విపత్తులు వచ్చి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరు. రైతు సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, కలుషిత తాగునీరుతో చనిపోయిన పిల్లలు, కొత్త మెడికల్ కాలేజీలు, విశాఖ స్టీల్ ప్లాంట్, రెడ్‌బుక్ రాజ్యాంగంలో ఎలా ఇబ్బందులు పెడుతున్నారో నుంచి చివరికి టీడీపీలో జరుగుతున్న లడ్డూ, పరకామణి వ్యవహారాలు, చివరగా చంద్రబాబు ఏరకంగా తన కేసులను తాను దగ్గరుండి మూసివేయిస్తున్నాడు. చంద్రబాబు తానే దొంగ, తానే ప్రాసీక్యూటర్, తనదే గవర్నమెంట్, తానే అధికారులపై ఒత్తిడి చేయడం, తన మీద ఉన్న కేసులు తానే కోర్టుల్లో - మిగతా3లో

# ‘మచ్చా రామలింగారెడ్డి’కు సనాతన ‘దత్త బంధు’ బిరుదు!

-మొదటిపేజీ తరువాయి

బాధ్యత మీ అందరి పైన ఉంటుందని స్వామీజీ అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ బాలస్వామి మాట్లాడుతూ మనందరం కలిసి దేశం ధర్మం న్యాయం కోసం పనిచేయాలని స్వామీజీ ఆశీస్సులతో మీరందరూ భవిష్యత్తులో మరింతగా ధర్మం కోసం పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో దత్త పీఠం ప్రతినిధులుప్రసాద్ రమేష్ తదితరులు పాల్గొన్నారు


అనంతపురం జిల్లాకు చెందిన సంఘ సేవకులు జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి జర్నలిస్టు, క్రికెటర్ మచ్చా రామలింగారెడ్డికి సనాతన దత్త బంధు బిరుదు వరించింది. గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి క్రీడారంగంలో జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన సేవలకు ఆధ్యాత్మికం రంగంలో దత్తపీఠంకు చేసిన సేవలను గుర్తించి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఎంపిక చేశారు



దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవ చేసిన 21 మందికి దత్త జయంతి సందర్భంగా మైసూర్ దత్త పీఠం ఆధ్వర్యంలో సనాతన దత్త బంధు అనే బిరుదు కోసం ఎంపిక చేశారు. ఇందులో భాగంగానే కర్ణాటక రాష్ట్రం మైసూరులోని నంజనగూడు రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమంలో గురువారం అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగానే మీడియా రంగంలో సనాతన దత్త బంధు బిరుదుకు ఎంపికైన మచ్చా రామలింగారెడ్డికి దత్త పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల చేతుల మీదుగా అవార్డును అందజేశారు. మచ్చా రామలింగారెడ్డికి రూ. లక్ష నగదుతో పాటు జ్ఞాపికను అందజేసి భవిష్యత్తులో క్రీడారంగంలో మీడియా రంగంలో మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డిని స్వామీజీ ఆశీర్వదించారు. మచ్చ రామలింగారెడ్డితోపాటు నేమాని భాస్కర్ రాధా మనోహర్ దాస్ ఆదిత్య స్వామి కరుణాకర్ వినోద్ శివప్రసాద్ హమారా ప్రసాద్ శిల్పా సూర్య కళ్యాణ్ కుమార్ సత్తిబాబు దేశపతి శ్రీమతి ప్రభ అనంతలక్ష్మి సిద్దు భవాని వెంకట సత్యనారాయణ శివరామకృష్ణ శర్మ తదితరులకు వివిధ రంగాల్లో సేవ చేసిన వారి గుర్తింపుగా బిరుదులను ప్రధానం చేశారు

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే పనులు షురూ

**గుంటూరు :** దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. అంతేకాదు, మచిలీపట్నం-నర్సాపురం, రేపల్లె-బాపట్ల మధ్య కొత్త లైన్లు, గూడూరు-విజయవాడ మధ్య నాలుగో లైన్, విజయవాడ బైపాస్ లైన్ల పనులు కూడా రానున్నాయి. రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోంది. రైల్వే లైన్లకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం తీపికబురు చెప్పింది.. కొత్త రైల్వే లైన్లపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. మచిలీపట్నం-రేపల్లె మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ (వివరాల ప్రాజెక్ట్ నివేదిక) తయారీ కోసం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. లోక్‌సభలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఈ కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది, 2026-27 బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టును చేరుస్తారా లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం డీపీఆర్ సిద్ధమవుతోందని.. దివిసీమ, అవనిగడ్డ ప్రజల చిరకాల డిమాండ్ అయిన ఈ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ఏపీలోరేపల్లె-మచిలీపట్నం రైల్వే లైన్ కీలకమైన ప్రాజెక్ట్ అని.. దీనికి ప్రాధాన్యత ఇస్తున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. డీపీఆర్ తయారీతో పాటు, మచిలీపట్నం-నర్సాపురం మధ్య 74 కిలోమీటర్లు, రేపల్లె-బాపట్ల మధ్య 46 కిలోమీటర్ల కొత్త లైన్ల నిర్మాణం చేపడతామన్నారు. గూడూరు-విజయవాడ మధ్య 293 కిలోమీటర్ల నాలుగో లైన్, 49 కిలోమీటర్ల పొడవైన విజయవాడ బైపాస్ లైన్ (ఇందుపల్లి-దుగ్గిరాల)ల డీపీఆర్‌ల తయారీకి అవసరమైన సర్వే చేపట్టడానికి అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు. విజయవాడ-తెనాలి మధ్య మూడవ రైల్వే లైన్ నిర్మాణం వేగంగా జరుగుతోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ - గుంటూరు జిల్లా దుగ్గిరాల మధ్య కొత్త రైల్వే లైన్నిర్మాణం కోసం ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా జిల్లా గుడివాడ, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, నర్సాపురం మధ్య అదనపు రైల్వే లైన్ల కోసం (డబ్లింగ్) పనులు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 2014కు ముందు రైల్వే బడ్జెట్ కేవలం రూ.886 కోట్లు మాత్రమే ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకంగా రూ.9,417 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించామన్నారు. 2009 నుంచి 2014 మధ్యకాలంలో కేవలం 363 కిలోమీటర్ల ట్రాక్‌లు మాత్రమే కొత్తగా అందుబాటులోకి వచ్చాయన్నారు కేంద్రమంత్రి. అయితే, 2014 నుంచి 2025 మధ్యకాలంలో 1,582 కిలోమీటర్ల ట్రాక్‌లు ప్రారంభమయ్యాయన్నారు. ‘ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి రాష్ట్రంలో ప్రస్తుతం 12 కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, 27 లైన్ల డబ్లింగ్ పనులు జరుగుతున్నాయి. ఈ పనులన్నీ కలిపి 4,498 కిలోమీటర్ల పొడవు ఉంటాయి. వీటి కోసం ప్రభుత్వం రూ.70,231 కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలో (పూర్తిగా లేదా పాక్షికంగా) 15 కొత్త రైల్వే లైన్లు, 49 లైన్ల డబ్లింగ్ పనుల కోసం 64 సర్వేలు చేపట్టారు. ఈ సర్వేలు పూర్తయితే మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి మార్గం సుగమం అవుతుంది. ఈ పనులన్నీ కలిపి మొత్తం 6,967 కిలోమీటర్ల పొడవు ఉంటాయి’ అని కేంద్రమంత్రి తెలిపారు.



# ఆ మూడు లెక్కేంటీ...

**గుంటూరు :** అమరావతి పరిధిలోని పలు గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోకి వచ్చాయి. ఇకపై ఈ గ్రామాల్లో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు కమిషనర్ ఆమోదం తప్పనిసరి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుతో పనులు వేగవంతం అవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. అమృత్ 2.0 కింద తాగునీటి సరఫరా, మురుగునీటి కాలువల ఆధునికీకరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామాలు మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ కిందకు వెళ్లిపోయాయి. ఇకపై ఈ గ్రామాల్లోని ప్రజలు మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు తీసుకోవాలి. ఈ మేరకు అధికారాలను కమిషనర్‌కు బదలాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి పరిధిలోని పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలు మినహా అన్ని గ్రామాలు పరిధిలోకి వచ్చాయి. సీఆర్‌డీఏ కార్యనిర్వాహక కమిటీ ఈ ప్రతిపాదనను ఆమోదించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇంతకుముందు మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పలు అనుమతులకు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదం తప్పనిసరిగా ఉండేది. ఇప్పుడు ఆ అధికారాలన్నీ కమిషనర్‌కే సంక్రమించాయి. ఈ మార్పుతో భవన నిర్మాణ అనుమతులు, అభివృద్ధి పనుల ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నారు. ఈ అధికారాల బదలాయింపుతో స్థానిక ప్రజలకు, వ్యాపారవేత్తలకు మేలు జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇకపై కమిషనరే అన్ని అనుమతులను మంజూరు చేస్తారు. ఇది అమరావతి అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.ఇకపై అమరావతి పరిధిలోని గ్రామాల ప్రజలు.. భవన నిర్మాణాలు, లే అవుట్లకు అనుమతుల్ని ఓఈఅ నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటుగా సఆమోదిత లేఔట్లలో ప్లాట్ల విభజన, టీడీఆర్ బాండ్లతో అదనపు అంతస్తుల ఏర్పాటు, క్వారీలకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం (ఎన్‌వోసీ) జారీ, సినిమా థియేటర్లకు ఎన్‌వోసీ జారీ, పెట్రోల్ బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లకు ఎన్‌వోసీతో పాటుగా మిగిలిన మినహాయింపుల కోసం వచ్చిన దరఖాస్తులు కమిషనర్‌కు పంపాల్సిందే’ అంటున్నారు.మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌కు సంబంధించి అమృత్ 2.0 పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ప్రభుత్వం ఈ పనులకు సంబంధించి తాజాగా మరోసారి టెండర్లు పిలుస్తోంది. బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో బిడ్లు మొదలయ్యాయి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 86 పనులు చేపట్టనున్నారు. అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరుస్తారు. అలాగే మురుగునీటి కాలువల ఆధునికీకరణ, పచ్చదనం పెంపు వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ పనులు పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో పాత ధరలతో టెండర్లు పిలిచింది.. దీంతో కాంట్రాక్టర్లు ఆసక్తిగా లేరు. ఈ క్రమంలో రివైజ్డ్ ధరలతో మరోసారి టెండర్లు పిలుస్తున్నారు.ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లో రూ.1,038 కోట్ల విలువైన 86 అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించారు. ఈ పనుల్లో నీటి సరఫరా, సీవేజ్ మేనేజ్‌మెంట్, పార్కుల అభివృద్ధి వంటివి ఉన్నాయి. పన్నులు, జీఎస్టీ, సీనరేజి ఛార్జీలతో కలిపి మొత్తం వ్యయం రూ.1,595 కోట్లుగా అంచనా వేశారు. టెండర్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 వరకు గడువు ఉంది. 27న ప్రైస్ బిడ్స్ తెరుస్తారు. ఈ 86 పనుల్లో 31 నీటి సరఫరాకు సంబంధించినవి. మరో 6 పనులు సీవేజ్ మేనేజ్‌మెంట్ (మురుగునీటి నిర్వహణ) కోసం కేటాయించారు. మిగిలిన 49 పనులు పచ్చదనం, పార్కుల అభివృద్ధికి ఉద్దేశించినవి.




## యువతలో నైపుణ్యాలు వెలికి తీసేందుకు యువజనోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ స్టేడియంలోని శాప్ ప్రధాన కార్యాలయంలో యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్. భరణి మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 18, 19 %-% 20 తేదీలలో వడ్డేశ్వరం కేఎల్ యూనివర్శిటీ లో రాష్ట్ర స్థాయి యువజన మహోత్సవాలను ‘యూత్ ఫర్ స్వర్ణాంధ్ర‘ థీమ్ తో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర యువజన ఉత్సవాలను నిర్వహించి తద్వారా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతికి వారిని ఎంపిక చేసి విజేతలను ఢిల్లీలో నిర్వహించే జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొనడానికి పంపడం జరుపుతుందన్నారు. భారత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జానపద నత్య బందం, జానపద పాటల బందం, పెయింటింగ్, ప్రకటన, కవితా రచన, కథా రచన, ఆవిష్కరణ (సైన్స్ మేళా ప్రదర్శన) ఏడు ఈవెంట్లలో పోటీలు నిర్వహించబడతాయన్నారు. సమావేశంలో ఏపీ యూత్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, ఎన్టీఆర్, కష్ణా జిల్లాల సీఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు 19 నెలల పాలన.. 17 ప్రకృతి విపత్తులు

-మొదటిపేజీ తరువాయి

పిటిషన్లు ఎలా వేయించుకొని ఉపసంహరించుకుంటున్నాడు. ఇవన్నీ బెయిల్ షరత్తులు ఉల్లంఘించడం కాదా. ఈ అంశాలన్నీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం ఎలా ఉంది..రైతుల పరిస్థితి ఎలా ఉందన్నది చూస్తే బాధేస్తుంది..రాష్ట్రంలో పాలన సేవ్ ఆంధ్రప్రదేశ్ అన్న రీతిలో పాలన సాగుతోంది. మా హయాంలో వ్యవసాయం పండుగలా ఉంటే..ఇవాళ చంద్రబాబు పాలనలో దండగలా మార్చారు. తుపాన్ కారణంగా నష్టపోయిన ఏ రైతుకు పైసా సాయం కూడా అందలేదు. దాదాపు 15 లక్షల ఎకరాలను తగ్గించి 4 లక్షల ఎకరాలకు కుదించారు. కుదించిన దానికి కూడా పైసా పరిహారం కూడా ఇవ్వలేదు. ఈ తుపాన్ పక్కన పెట్టండి. రోజు చంద్రబాబు నుంచి స్పీచ్‌లు వింటున్నాం. ఆ స్పీచ్‌లో ఏ పొద్దు కూడా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తాడే తప్ప రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు ఇస్తాడో చెప్పాడు. నష్టపోయిన రైతులకు ఎప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాడో చెప్పడు. పెట్టుబడి సాయం కింద పీఎం కిసాన్ కాక అన్నదాత సుఖీభవ అన్న పేరు పెట్టి ప్రతి ఏటా రూ.20 ఇవ్వాలి. రెండేళ్లలో రూ.40 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నాడు. ఏ పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు. గతంలో మా ప్రభుత్వం హయాంలో పాలనను గుర్తు తెచ్చుకుంటే ఇలాంటి సందర్భాల్లో వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం అరటి, చీని రైతుల కోసం ప్రత్యేక రైళ్లను నడిపించాం. అనంతపురం నుంచి ఢిల్లీ, తాడిపత్రి నుంచి ముంబాయి, నంద్యాల, కర్నూలు నుంచి గజియాబాద్, లక్నోకు ప్రత్యేక రైళ్లు నడిచాయి. దీని వల్ల రైతులకు దళారుల బెడద తగ్గింది. రవాణా ఖర్చులు దాదాపు 40 శాతం తగ్గింది. పెద్ద ఎత్తున ఎగుమతులు అందుబాటులోకి వచ్చాయి. ఆడబిడ్డ నిధి అంటూ 18 ఏళ్లు నిండిన ప్రతి చెల్లెమ్మకూ, ప్రతి అక్కకూ నెలనెలా రూ.1500 అన్నాడు, సంవత్సరానికి 18 వేలు అన్నాడు, రెండేళ్లయ్యింది రూ.36 వేలు ఇచ్చినాడా? అని అడుగుతున్నా. మామూలుగా ఆరోగ్యశ్రీ నడపడానికి నెలకు రూ.300 కోట్లు అవుతుంది. 18 నెలలు ఇంటూ 300 కోట్లు అంటే రూ.5400 కోట్లు. ఇచ్చింది ఎంత అని చూస్తే కేవలం.. ఈ మధ్య కాలంలో నేను ఎక్కువగా మాట్లాడి, వాళు కూడా స్ట్రైకులు చేస్తుంటే ఇచ్చింది ఎంత అని చూస్తే రూ.1800 కోట్లు. 3,600 కోట్ల బకాయిలు ఒక్క ఆరోగ్యశ్రీ బకాయిలు.

## మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సీపట్నం నుంచి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తెనాలి నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఆత్మకూరు నుంచి మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, టెక్కలి నుంచి మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, పెనుకొండ నుంచి మంత్రి సవితతో పాటు పలు చోట్ల ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... “గాధీజీ మాటలే స్ఫూర్తిగా గ్రామాలను పట్టుగొమ్మలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వెళున్నాం. పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజా పాలనకు అనుగుణంగా సంస్కరణలు తెస్తున్నాం. గత అయిదేళ్లలో పంచాయతీరాజ్ వ్యవస్థలో జరిగిన అన్ని పరిణామాలను మదింపు చేసి, అందరూ మెచ్చేలా సరికొత్త వ్యవస్థను తీసుకొస్తున్నాం. ఏళ్ల నుంచి పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతులకు నోచుకోని సిబ్బందికి కూడా ఊరట నిస్తుంది. డీడీఓ కార్యాలయాల్లో ఆర్.డి.ఒ. స్థాయి అధికారిని నియమిస్తున్నాం. మినీ కలెక్టరేట్లుగా డీడీఓ కార్యాలయాల్లో అన్ని రకాల సేవలు అందుతాయి. డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసుల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివద్ధి, సంక్షేమ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించడం చాలా సులభం అవుతుంది. కింది స్థాయిలో జరిగే అభివద్ధిని ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంటుంది. ప్రభుత్వం ఆదేశాలను త్వరితిగతిన క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు, ఫలితాలు సాధించేందుకు కార్యాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. దీంతో అధికారులు ప్రజలకు మధ్య మరింత దగ్గర సంబంధాలు ఏర్పడతాయి. ఇది పాలన పరంగానే ఎంతో మంచి ఫలితాలను ఇస్తుంది. ప్రతి డివిజన్లో డవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖలోని అన్ని విభాగాలను ఈ కార్యాలయంలో ఏర్పాటు చేశాం. తద్వారా మండల పరిషత్ పాలన, గ్రామ పాలన పటిష్టంగా చేయడానికి ఉపయోగపడుతుంది. గ్రామ పంచాయతీ స్థాయిలో 7,244 క్లస్టర్లు రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను స్వయం పాలన సంస్థలుగా మార్చడం ద్వారా పంచాయతీలకు స్వయం నిర్ణయం అధికారం వస్తుంది. అన్ని పంచాయతీల్లో పంచాయతీ సెక్రటరీని నియమించడం పాలన సులభం అవుతుంది. 10 వేలు జనాభా దాటిన గ్రామ పంచాయతీల్లో ఒక గెజిటెడ్ ఆఫీసర్ ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా నియమించడం ద్వారా అధికారుల బాధ్యత పెరుగుతుంది. వర్చువల్‌గా ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, కలికిరి మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, చిత్తూరు మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్మన్ కటారి హేమలత, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎస్పీ తుషార్ దూడీ, హస్త కళల కార్పొరేషన్ ఛైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ హయాంలో ఏపీ సర్వనాశనం..

**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలకి ఒకటి, రెండుసార్లు బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో రావడం.. వెళ్లే ముందు ప్రెస్‌మీట్ పెట్టి దుష్ప్రచారాలు చేయడం జగన్‌కి ఆనవాయితీగా వస్తోందని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి.. భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సంక్షేమం - అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. ఏపీ ప్రజలందరూ ఆనందంగా ముందుకెళ్తుంటే జగన్ మాత్రం విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏదో ఆయనకు సంబంధించిన నాలుగు ఛానళ్లను అడ్డం పెట్టుకుని హంగామా చేస్తున్నారని విమర్శలు చేశారు. కనీసం ప్రెస్‌మీట్‌లో విలేకర్లు వేసే ప్రశ్నలకు కూడా జగన్ సమాధానం చెప్పలేక తప్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు మంత్రి కొల్లు రవీంద్ర. ఒకే గదిలో మూడు గంటల పాటు జగన్ ప్రెస్‌మీట్ పెట్టారని సెటైర్లు గుప్పించారు. ఈ రోజు నిర్వహించిన మీడియా సమావేశం ద్వారా ప్రజలకు ఏం చెప్పాలనుకున్నారని ప్రశ్నించారు. వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురించి.. ఒక నరరూప రాక్షసుడు గురించి.. ఆయనని దేవతామూర్తిగా చూపించాలని చూస్తున్నారా..? అని ఎద్దేవా చేశారు. లేకపోతే మాజీ మంత్రి జోగి రమేశ్ లాంటి వ్యక్తులను అద్భుతమైన వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారా..? అని దెప్పిపొడిచారు. పరకామణి కేసులో వేంకటేశ్వరస్వామి హుండీలో నుంచి డబ్బులు కొట్టేసిన వారిని వెనుకేసుకువచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారా..? అని మంత్రి కొల్లు రవీంద్ర సెటైర్లు గుప్పించారు.

## విజయసాయికి చెక్ పెట్టిన టీడీపీ

**విజయవాడ :** మాజీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి బీజేపీలో చేరాలని చేసిన ప్రయత్నాన్ని కొందరు అడ్డుకున్నారు. అయితే ఆయన ఎప్పుడో బీజేపీలో చేరాల్సింది. అయితే ఒక రకంగా వైసీపీ ఆడిన నాటకంలో ఇది వికటించిందంటున్నారు. విజయ సాయిరెడ్డి నేరుగా వైసీపీ నుంచి వచ్చి బీజేపీలో చేర్చుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే చంద్రబాబు నాయుడు అవసరం బీజేపీకి ఉంది. కేంద్ర ప్రభుత్వంలో చంద్రబాబు అవసరం బీజేపీకి లేకపోతే 2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి

# ప్రశాంతగా ఉన్న గ్రామాల్లో ప్యాక్షన్ మంట రగల్చొద్దు...

**- ఎంపీటీసీ హరనాథరెడ్డి పై జరిగిన హత్యాఘటనను తీవ్రంగాఖండిస్తున్నాం...**

**- వైసిపి జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి**






**అంకుశం న్యూస్ నంద్యాల డిసెంబర్ 4:** నంద్యాల మండలంలోని ఎన్ కొత్తపల్లి గ్రామం ప్యాక్షన్ గ్రామం, గత 5 సంవత్సరాల నుండి ప్రశాంత వాతావరణం కలిగి ఉన్న పరిస్థితిని నేడు టీడీపీ నాయకులు వైఎస్సార్ పార్టీకి చెందిన ఎంపీటీసీ హరినాథరెడ్డిపై హత్యాయత్నం చేయడం దుర్మార్గమైన చర్యలని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని ఎన్.ఐటీ.సీలో మెరుగైన చికిత్స పొందుతున్న ఎంపీటీసీ హరినాథరెడ్డిని, కుటుంబ సభ్యులను కలిసి గురువారం నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిపి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, వైసిపి జిల్లా విభాగం సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...నంద్యాల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ఉన్న పరిస్థితుల్లో టీడీపీ నాయకులు అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైసీపీ నాయకులపై, కార్యకర్తలపై దాడులు, హత్యలు, దౌర్జన్యాలు చేస్తూ అరాచకాన్ని సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో దాడులు హత్యలు, హత్యాయత్నాలు చేస్తూ ఆదిపత్యాన్ని సాధించేందుకు చేస్తున్న దుర్మార్ధమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఇటువంటి దాడులు చేయడం జరిగిందని అనుమానం కలుగుతుందన్నారు. ఎంపీటీసీ హరినాథరెడ్డి పై దాడి చేసిన వారు సొంత బంధువులపై దాడి చేసి హతమార్చాలన్న దుర్బుద్ధితో చేశారన్నారు. ఇటువంటి వాతావరణం కొనసాగకుండా పోలీసు వారు కఠినంగా వ్యహరించాలని, పోలీసులపై తమకు విశ్వాసం ఉందన్నారు. అధికారం వచ్చిన నాటి నుండి అనేక గ్రామాల్లో, మండలాల్లో దాడులు, హత్యలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని వాటిని అణిచివేయాలని పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో అధికార పార్టీ నేతలు చిచ్చుపెట్టే కార్యక్రమాలను చేస్తున్నారని, ప్రజలకు వారు మంచి చేయాలని హితవు పలికారు. వైసీపీ అధికారంలో ఉన్న నాడు కూడా తాము ఎటువంటి రాజకీయ హత్యలు, దౌర్జన్యాలు చేయలేదని, గ్రామాభివృద్ధికి కృషిచేశామని తెలిపారు. ఇదే పరిస్థితి ఇప్పటికీ కొనసాగితే అది ఎవ్వరికీ మంచిది కాదన్నారు. అధికార పార్టీ నాయకులు ఒత్తిల్లకు లొంగకుండా హరినాథరెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరారు. నంద్యాలలో ఇటీవల జరిగిన హత్యా ఘటనల్లో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు పోలీసు అధికారులు కృషిచేయాలని తెలిపారు. పోలీసులపై కూడా ఈ కూటమి ప్రభుత్వంలో దాడులు జరిగాయని గుర్తుచేశారు. హరినాథరెడ్డిపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని పోలీసు అధికారులను కోరారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు అందరు సమన్వయం పాటించాలన్నారు. ఇటువంటి హత్యా సంస్కృతి మంచిది కాదని దీనిని పెంచి పోషించేవారి చేయిదాటిపోతే నష్టపోవాల్సి వస్తుందన్నారు. హరినాథరెడ్డిపై జరిగిన హత్యా ఘటనపై జిల్లా ఎస్పీని కలిసి న్యాయం కోరడం జరుగుతుందని తెలిపారు.

# సొంత గ్రామంలో రోడ్డు వేయలేడు, విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించలేడు

**- తోపుదుర్తి వేదికగా ప్రకాష్ రెడ్డి పై నిప్పులు చెరిగిన పరిటాల సునీత**

**- రూ.2.75 కోట్ల వ్యయంతో విద్యుత్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభం**

**- ప్రకాష్ రెడ్డి స్వగ్రామం తోపుదుర్తిలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఘన స్వాగతం**







**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 4:** రాప్తాడు నియోజకవర్గంలో గత ప్రభుత్వంలోతాను తోపును అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోతలు తప్ప.. చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో బుధవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన విద్యుత్ సబ్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2.72 కోట్లతో నిర్మించిన 33/11 %ఖఎ% విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సిసి రోడ్లను కూడా ఆమె ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని కానీ.. పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దద్దమ్మ దీనిని పూర్తి చేయలేకపోయారన్నారు. ఆయనకు ఎక్కడ చూసినా కమీషన్లు కావాలని అందుకే తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్థుడు ఆ సైకో అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆగిపోయి.. పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కాంట్రాక్టర్ తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నిర్ణీత కాలంలోనే దీనిని పూర్తి చేసామన్నారు. అయితే ప్రారంభోత్సవం కాస్త ఆలస్యంగా జరిగిందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వలన తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాలలోని సుమారు 2వేల మంది ప్రజలకు రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. తోపుదుర్తి గ్రామంలో 24 గంటల ఫీడర్, తోపుదుర్తి వ్యవసాయ ఫీడర్, వేపచెర్ల ఫీడర్, పిండికుంట ఫీడర్లకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడుతానని ఇప్పుడు ఓట్లు వేసిన వేకపోయినా అందరూ నా వారేనన్నారు. గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించలేని వాడిగా మిగిలిపోయారన్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో 80 కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూసారన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విద్యుత్ లైన్లు మార్చే సమయంలో లైన్మెన్లు కూడా ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ఇకనుంచి ఇలాంటి వాటి విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్లు మంజూరులో కూడా గతంలో పార్టీని చూశారని... ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ ఉండకూడదన్నారు. గ్రామంలో పార్టీల కతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామంలో నూతనంగా మారెమ్మ ఆలయం నిర్మాణంతో పాటు పలు పనుల గురించి విజ్ఞప్తి చేశారని ఖచ్చితంగా వీటన్నిటిని త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

# రాజమహేంద్రవరం డివిజన్ డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం పవన్ కళ్యాణ్

**- ప్రారంభోత్సవం లో కలెక్టర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే నల్లమిల్లి**







**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 04:** డిప్యూటీ సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ వర్చువల్ గా చిత్తూరులో డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ప్రారంభించడం జరిగింది. రాజమహేంద్రవరంలో రాజమహేంద్రవరం డివిజన్ డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి IAS ,అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రూడా చైర్మన్,రాజానగరం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి,తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర,అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్బంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ

ఈరోజు కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకురావడం జరిగింది.ముఖ్యంగా పూర్వం బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్స్,తాహసిల్దార్ ఉండే వ్యవస్థ ఆ విధంగా ఎంపీడీవో అయిన తరువాత కొంతవరకు డెల్యూట్ అయినా పరిస్థితుల్లో ఇవాళ డివిజన్ స్థాయిలో అటు పోలీస్ వ్యవస్థకు డి.ఎస్.పి, ఇటు రెవెన్యూ వ్యవస్థకు ఆర్డిఓ ఉండి, పంచాయతీ రాజ్ వ్యవస్థని మానిటర్ చేసే అధికారులు లేని పరిస్థితిలో ఇవాళ డివిజన్ లెవెల్ లో డెవలప్మెంట్ ఆఫీసర్, డిఎల్ డిఓ పోస్ట్ ను క్రియేట్ చేసి దానికి ఒక వ్యవస్థను క్రియేట్ చేసి దానికి ఒక ఆఫీస్ పెట్టి తద్వారా ఇప్పుడు ఉన్న సచివాలయ వ్యవస్థని,పంచాయతీ రాజ్ వ్యవస్థని సూపర్ వైజ్ చేసే విధానం ఇవాళ తీసుకురావడం జరిగింది. దానితో పాటుగా అనుసంధానం చేసి డిఎల్ పి ఓ,డివిజన్ లెవెల్ పంచాయతీ ఆఫీసర్ అదేవిధంగా నరేగా కు సంబంధించిన ఆదేశాలను ఇక్కడ ఉండి ఒక వ్యవస్థీకృతంగా ఈ మూడింటిని కలిపి పంచాయతీ రాజ్ వ్యవస్థని బలోపేతం చేసే విధంగా ఇవాళ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయం తీసుకోవడం,దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలపటం దానివల్ల పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం కావటమే కాకుండా పంచాయతీరాజ్ వ్యవస్థని సూపర్వైజర్ చేసే అధికారి ఉండటంవల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పంచాయతీ శాఖ ఆచార్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.అదేవిధంగా ఈ వ్యవస్థకి శ్రీకారం చుట్టడానికి ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## గిరిజన విద్యార్థుల ప్రతిభ

**- ఉద్భవ్- 2025లో విద్యార్థుల సందడి**

**- 22 విభాగాలలో నైపుణ్యాలను ప్రదర్శించిన విద్యార్థులు**








**(అంకుశం, అమరావతి, డిసెంబర్ 4):** గిరిజన విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ మరియు సంస్కతీ కళా ఉత్సవం ఉద్భవ్-2025 లో రెండవ రోజు భాగంగా గురువారం సాయంత్రం వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గిరిజన ప్రాంతాల విభిన్న సంస్కతులను, చారిత్రాత్మిక నేపధ్యాలను, కళలను ఒకే వేధిక పై వైవిధ్యభరితమైన రీతిలో ప్రదర్శించి భారతదేశం యొక్క ఔనత్యాన్ని చాటిచెప్పారు.

కార్యక్రమంలో భాగంగా కృష్ణ జింక ప్రధాన వేదికపై ఉదయం జూనియర్ విభాగంలో నాటిక పోటీలు ఉద్భవ్ ఆడిటోరియం లో సీనియర్ విభాగంలో దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క శాస్త్రీయ నత్య ప్రదర్శనలు జరిగాయి. అదేవిధంగా వివిధ వేదికలపై సీనియర్ విభాగం లో గ్రూపు మరియు సోలో విభాగం లో శాస్త్రీయ మరియు గిరిజన పాటల పోటీలు, జూనియర్ విభాగంలో సంస్కత శ్లోకాల పోటీ, కవితా పఠనం పోటీలు, ఆంగ్ల పద్యాల పోటీలు, క్విజ్ పోటీలు జరిగాయి. వీటితో పాటు సీనియర్ విభాగంలో ఆంగ్లంలో మరియు హిందీలో వకత్వం పోటీలు,, బహిరంగ చర్చ, సీనియర్ విభాగంలో స్పెల్ బీ పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం నుండి అదే వేదికపై సీనియర్ గ్రూప్ విభాగంలో దైవ భక్తి గీతాల గాత్ర పోటీలను నిర్వహించారు. వీటితో పాటు వివిధ వేదికలపై సీనియర్ గ్రూపు, సోలో విభాగంలో జానపద గేయాల గాత్ర పోటీలు, సంగీత వాయిద్యాల కచేరి పోటీలు, నత్య, నాటిక , సంగీత, దశ్య కళల ద్వారా సాంప్రదాయ కథనాల వక్త పోటీలు, ధియేటర్ మిమిక్రి, క్లాసికల్ - సెమి క్లాసికల్ సంగీత గాత్ర కచేరి పోటీలను నిర్వహించారు. ఉద్భవ్-2025 లో మొదటి రోజు బుధవారం నాడు 18 విభాగాలు, రెండవ రోజు గురువారం నాడు 22 విభాగాలలో పోటీలను నిర్వహించడం జారింది. చివరి రోజు శుక్రవారం నాడు 9 విభగాలలో పోటీలను నిర్వహించనున్నట్లు, మొత్తంగా 49 విభాగాల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచిన వారికీ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలియచేసారు.

వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజన ప్రాంతాలకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుల పోరటాలు, దేశభక్తులు మరియు ప్రముఖ చరిత్రకారులు, గిరిజన తెగల యోధులు, ప్రముఖ రాజకీయ నాయకుల జీవిత చరిత్రలతో సీనియర్ విభాగం నాటిక పోటీల ప్రదర్శన కొనసాగింది. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన తెగల హక్కుల కోసం జరిగిన పోరటాలలో ప్రాణత్యాగాలు చేసిన యోదుల జీవితగాధలు, గిరిజన సంక్షేమం కోసం, సామాజిక దూరచారాలు రూపమాపటానికి పాటుపడిన మహోన్నత వ్యక్తుల జీవిత చరిత్రలోని అనేక ఘట్టాలను అప్పటి పరిస్థితులను వివరించేలా సెటింగ్స్, వస్త్రధారణతో ప్రదర్శనలు ఆధ్యంతం కొనసాగాయి. ఆంధ్రప్రదేశ్ నుండి లక్ష్య సాధనలో ఏకాగ్రత మరియు గురు భక్తి ఎంత ప్రాముఖ్యం వహిస్తాయో, అసాధారణ శ్రద్ధ, స్వాధ్యాయం ఉంటే, అత్యల్ప అవకాశాలు ఉన్నవారు సైతం ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలియజేసే ఇతిహాసగాధ మహాభారతం నుంచి ఏకలవ్యుడు, ద్రోణాచార్యుడు కథాంశంతో ఆంధ్రప్రదేశ్ ఈఎంఆర్ ఎస్ విద్యార్థుల ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. గురువు మీద అత్యంత భక్తితో కఠిన సాధనతో అభ్యసించిన విలువిద్యను తణప్రాయంగా గురువుకు దక్షిణగా అందించిన ఏకలవ్యుని త్యాగనిరతని చిన్నారులు ఎంతో హద్యంగా కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుండి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు ప్రముఖ రాజకీయ నాయకులు మరియు చరిత్ర కారుల జీవిత వత్తాంతాలు మరియు సామజిక సమస్యలపై నాటిక రూపంలో అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు., తెలంగాణ నుండి దేశ సరిహద్దులలో పహాల్గమ్ దాడిలో మరణించిన వారికీ నివాళిగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో వీర మరణం పొందిన ఆర్మీ జవాన్ మురళి నాయక్ యొక్క జీవిత చరిత్రని, పోరాట పటిమని నాటిక రూపంలో అద్భుతమైన ప్రదర్శనను ఇవ్వటంతో ఆడిటోరియం మొత్తం కరతాళ ధ్వనులతో మారుమోగడమే కాకుండా పోరాట స్ఫూర్తిని, దేశ భక్తిని చాటారు. అంతే కాకుండా మహారాష్ట్ర నుండి విద్య యొక్క ప్రాముఖ్యతను అందులోను ముఖ్యంగా మహిళకు చదువు ఎంత ముఖ్యమన్నది జ్యోతిభా పూలే, సావిత్రిభా పూలే యొక్క జీవిత కథను నాటిక రూపంలో వీక్షకులను ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు.ఛత్తీస్గఢ్ నుండి మద్యపానం నిషేధమనే సామజిక అంశాన్ని ప్రజలను ఆలోంచింపచేసే విధంగా అద్భుత ప్రదర్శననిచ్చారు. హిమచల్ ప్రదేశ్ నుండి వారి రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి యశ్వంత్ సింగ్ పర్మార్ జీవిత చరిత్ర, ఒడిస్సా నుండి గిరిజన స్వాతంత్ర సమారా యోధుడు సురేంద్ర సైరా ధీర గాధ, జార్కండ్ స్వాంత్ర్యసమరయోధులు సంతల్ విద్రో పోరాటం, తమిళనాడు సాహిత్య లెజెండ్ కోనంగి జీవిత చరిత్ర నాటికలను ప్రదర్శించి చరిత్ర పుటలను స్పురణకు తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమీ, నెస్ట్ సహాయ కార్యదర్శి బిపిన్ రాటురి, రంపచోడవరం ఐ టి డీ ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరన్ రాజ్ తదతరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన ప్రసాద్ ఆదిత్య మాల్ నందు సారధి సినిమాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 04:** రాజమహేంద్రవరం AV అప్పారావు రోడ్డులో నూతనంగా నిర్మించిన ప్రసాద్ ఆదిత్య మాల్ నందు సారధి సినిమాస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి సారధి సినిమాస్ ప్రారంభించడం జరిగింది. అనంతరం మాల్ యాజమాన్యం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు సినెమాట్రోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. వీరితో పాటు ఎమ్మెల్సీ సోము వీర్రాజు , జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయవాడ- హైదరాబాద్ మధ్య బోయింగ్ వైడ్-బాడీ విమానాలు

- ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్ అంగీకారం
- ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తులపై సానుకూల స్పందన
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఎ.కె.సింగ్ తో సమావేశం



**అంకుశం ప్రతినిధి అమరావతి డిసెంబర్ 4 :**విజయవాడ విమానాశ్రయం నుంచి విజయవాడ –హైదరాబాద్ మధ్య వైడ్ బాడీ విమానాలు అందుబాటులో తెచ్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన కృషి ఫలించింది. ఢిల్లీలోని కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు కార్యాలయంలో గురువారం ఆయన ఆధ్వర్యంలో ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్ తో ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ జి.ఎం. హరీష్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ –హైదరాబాద్ మధ్య ఎటిఆర్ విమానాల వల్ల ప్రయాణీకుల టిక్కెట్ ఆర్థిక భారం గురించి, సీట్లు అందుబాటులో వుండని విషయం, లగేజీ సమస్యలను వివరించారు. ఈ సమస్యలపై ఇండిగో ఫ్లైయిట్ స్పెషల్ డైరెక్టర్ ఎ.కె.సింగ్ మాట్లాడుతూ వారం, పదిరోజుల్లో విజయవాడ- హైదరాబాద్ మధ్య గ్ వైడ్-బాడీ విమాన సర్వీసులు ప్రారంభిస్తామని అంగీకరించారు. వైడ్ - బాడీ విమానాలు అందుబాటులోకి వస్తే టిక్కెట్ ధర తగ్గటంతో పాటు సీట్లు అందుబాటులోకి వస్తాయని వివరించారు. అలాగే ప్రయాణీకుల లగేజీ సమస్య కూడా పరిష్కరం అవుతుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ కోరిన విధంగా విజయవాడ నుంచి వారణాసి, అహ్మదాబాద్, పుణే, కొచ్చిన్, గోవా విమాన సర్వీసులు నడిపించేందు రూట్ మ్యాపింగ్ చేసుకుని మొదలు పెడతామన్నారు.

అధ్యాత్మిక ప్రాంతలైన వారణాసి,కొచ్చిన్ మధ్య విమాన సర్వీసులు త్వరగా ప్రారంభించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కోరటం జరిగింది. అమరాతి రాజధాని ప్రాంతంలో భాగమైన విజయవాడ విమానాశ్రయంపైనే ఏలూరు, గుంటూరు, నరసరావుపేట, మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గాల ప్రయాణీకుల భారం పడుతుందని,.అందువల్ల వారి అవసరాలకు తగ్గట్లుకు విమాన సర్వీసులు ప్రారంభించాలని కోరారు.

తమ సమస్యను తీసుకువెళ్లిన రెండు రోజుల్లో పరిష్కరించేందుకు కృషి చేసిన కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుకు ఎంపీ కేశినేని శివనాథ్ విమాన ప్రయాణీకుల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. వైడ్-బాడీ విమానాలు అందుబాటులోకి వస్తే సీట్ల సమస్య తీరుతుందని, అలాగే టిక్కెట్ ధర కూడా తగ్గటంజరుగుతుందన్నారు. ఇక పై లగేజీ విషయంలో కూడా ప్రయాణీకులు ఇబ్బంది పడాల్సిన అవసరం వుండదన్నారు.

# డ్రగ్స్, గంజాయి సమస్యను అరికట్టాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 04 :** డ్రగ్స్ మరియు గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మాదకద్రవ్యాలు మరియు గంజాయి నియంత్రణ చర్యలు – అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, NCORD) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నశా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా పోలీసు వారితో సమన్వయం చేసుకుని డ్రగ్స్ మరియు గంజాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు కూడా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని జూనియర్ కళాశాలల్లో జెఎన్టియు, ఎస్కేయూలలో ఇప్పటికే ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం పూర్తికాగా, ఈగల్ క్లబ్స్ తో కలిపి అన్నిచోట్ల అవగాహన కల్పించాలన్నారు. డీ–అడిక్షన్ సెంటర్ మరియు ప్రిజన్ వార్డ్ లకు అవసరమైన మరమ్మతులు చేయాలన్నారు. డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, రైల్వే పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ యాక్టివిటీలను కొనసాగించాలన్నారు. ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ గంజాయి కేసుల గురించి వివరించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఇంటెలిజెన్స్ బ్యూరో డిఎస్పి రాజగోపాల్, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.సుబ్రహ్మణ్యం, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ వలీ బాషు, ఈగల్ ఎస్ఐ హనుమంతు, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రైల్వే అధికారి హమాన్ భాష, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వరద నీటికాలువ పనులు ప్రారంభించిన కార్పోరేటర్ శ్వేత

**హైదరాబాద్ :** ఐదేళ్ల కాలంలో ఐ ఎస్ సదన్ డివిజన్ లోసుమారు రూ.20 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చెప్పట్టినట్లు కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి తెలిపారు. కృష్ణా నగర్ లో వరద నీటి కాలువ పనులను ఆమె ప్రారంభించారు. జీహెచ్ ఎంసీ అధికారులు సహకరించకున్న కొట్లాడి నిధులు సాధించామని అన్నారు.గ్రేటర్ లో డివిజనును మోడల్ గా తయారు చేసేందుకు కృషి చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అమర్నాథ్ రెడ్డి.రేణుక ముదిరాజ్ పాల్గొన్నారు

## లవర్ చనిపోయాడని... సూసైడ్

**మెదక్ :** ఇటీవల ప్రేమ జంటల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. టీనేజ్ ప్రేమలను పెద్దలు ఒప్పుకోకపోవడమో.. పెళ్లికి నిరాకరించడమో.. కారణమేదైనా ఒకరిని విడిచి మరొకరు ఉండలేక రెండు పదుల వయస్సు దాటకుండానే దారుణ నిర్ణయాలు తీసుకుంటున్నారు. నిలువునా ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా సిద్దిపేట జిల్లాలో ప్రియుడు అనారోగ్యంతో చనిపోగా నువ్వులేని జీవితం నాకు వద్దు అని ఓ ప్రియురాలు ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించిన వ్యక్తి మృతి చెందాడని మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సిద్దిపేట జిల్లా కుకునూ రుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.

## ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంత్రి తండ్రి ప్రత్యేక పూజలు





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 04:** పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా అష్టాదశ మహాశక్తి పీఠాల్లో ఒకటిగా మహా మహిమాన్విత అయినటువంటి శైవక్షేత్రం అయినా ద్రాక్షారామం మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు మార్గశిర శుద్ధ చతుర్దశి అనగా పాషాణ చతుర్దశి మహాపర్వదినం పురస్కరించుకొని శ్రీ భీమేశ్వర స్వామి వారి జన్మదిన మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారి జన్మదినం మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం జరిగినది అందులో భాగంగా ఉదయం 5:30 కు రుద్రాభిషేక సహిత లక్ష బిల్వార్చనకు సంకల్పం చేసి తదుపరి ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా గ్రామోత్సవం అనంతరం సాయంత్రం 07:30 నిమిషాలకు దేవాలయంలో వాయు భాగంలో కలిగిన సోమవారం మండపము నందు స్వామి వారి ఆస్థాన పూజ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది పై కార్యక్రమాలలో సత్యం ఫౌండేషన్ అధినేత శ్రీ వాసంశెట్టి సత్యం, అర్చకులు వైదిక సిబ్బంది దేవస్థానం సిబ్బంది, భక్తులు అందరూ పాల్గొనుట జరిగినది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గ భవాని తెలియజేయుచున్నారు.

# పోలీస్ వెబ్ సైట్ హ్యాక్




**హైదరాబాద్ :** బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం ప్రకటించి చర్యలు తీసుకుంటున్న తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు సవాల్‌గా మారారు. ఏకంగా పోలీస్ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి అందులోనే బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు. నెటిజన్లు, అవసరమైన వ్యక్తులు పోలీస్ వెబ్‌సైట్‌కు వెళ్లి ఏదైనా విభాగంపై క్లిక్ చేస్తే వెంటనే అది బెట్టింగ్ వెబ్‌సైట్‌లకు రీడైరెక్ట్ అయ్యింది. వెంటనే సమస్యను గుర్తించిన సైబర్ వింగ్ చర్యలు చేపట్టింది. సమస్యను పరిష్కరించింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. అందులో ఏ విభాగంపై క్లిక్ చేసినా నేరుగా బెట్టింగ్ సైట్‌లకు రీ డైరెక్ట్ అయ్యేలా చేశారు. మెయిన్ వెబ్‌సైట్ ఆధారంగా మిగతా వెబ్‌సైట్‌లను కూడా నేరగాళ్ల తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ పరిధిలోని పోలీస్ కమిషనరేట్ల వెబ్‌సైట్‌లు సరిగా పని చేయడం లేదు. టెక్నికల్ టీం దీన్ని రెక్టిఫై చేయడానికి ప్రయత్నించింది. ఇంతలో సైబర్ నేరగాళ్లు తమ టాలెంట్ చూపించారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల వెబ్‌సైట్‌లను ఓపెన్ చేయడానికి ప్రయత్నిస్తే నేరుగా బెట్టింగ్ సైట్‌లు ఓపెన్ అవుతున్నాయి. వివిధ వర్గాల నుంచి ఫిర్యాదులు అందుకున్న ఐటీ విభాగం వెంటనే చర్యలు ప్రారంభించింది. సర్వర్ నుంచి వెబ్‌సైట్ ను హ్యాక్ చేశారని గుర్తించారు. అందుకే మెయిన్ సర్వర్‌ను డౌన్ చేసి సమస్యను పరిష్కరించారు. తర్వాత వెబ్‌సైట్‌లను పునరుద్ధరించారు. అందులో ఉన్న భద్రతా లోపాలను కూడా సవరించారు. పోలీస్ వెబ్‌సైట్ హ్యాక్, ఇతర వెబ్‌సైట్‌లలో బెట్టింగ్ యాప్స్‌వెబ్‌సైటలకు రీడైరెక్ట్ అవ్వడంపై పోలీసులు ఇంత వరకు స్పందించలేదు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. చాలా కాలంగా బెట్టింగ్ యాప్స్‌పై తెలంగాణ పోలీసులు విచారణ చేస్తున్నారు. యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిని పిలిచి విచారిస్తున్నారు. ఈ బెట్టింగ్ యాప్స్ వలలో పడిన అమాయకులు ప్రాణాలు తీసుకుంటున్నారని గ్రహించి పోలీస్ శాఖ చర్యలు ప్రారంభించింది. ఇప్పుడు వారి వెబ్‌సైట్‌నే హ్యాక్ చేసి బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి సైబర్ నేరగాళ్లు వారికి సవాల్ చేశారు. దీనిపై పోలీస్ శాఖ రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.

## అహుడ అభివృద్ధిని వేగవంతం చేయండి



**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 04 :** అహుడ అభివృద్ధిని వేగవంతం చేయాలని అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని అహుడా కార్యాలయంలో అధికారులతో అహుడ చైర్మన్ టి.సి.వరుణ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణలో మరింత పురోగతి సాధించాలన్నారు. ఎంఐజి లేఅవుట్ లు.. ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ లలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి ఫ్లాట్ కొనుగోలుదారుడు సంతృప్తి చెందాలన్నారు. నగరంలో పిక్ టాయిలెట్ల ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. రాచనపల్లి ఎంఐజి లేఅవుట్ పనులు వేగవంతం చేయాలని జెసి ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ కేఎండి.ఇషాక్, ఎగ్జిక్యూట్ ఇంజినీర్ దుష్యంత్, డిఈ రేవంత్, జేపిఓ హరీష్ చౌదరి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





**అంకుశం ప్రతినిధి నంద్యాల, డిసెంబర్ 04:** అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో తీసుకొచ్చి ప్రజలకు త్వరితగతిన సేవలందించడమే ప్రధానంగా డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధి శాఖలను డివిజనల్ స్థాయిలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ పరిపాలనా పరిధిలోకి తీసుకురావడం వలన సేవల అందుబాటు పెరగడమే కాకుండా గ్రామీణాభివృద్ధికి వేగం చేరుతుందన్నారు. ప్రజలకు త్వరితగతిన సేవలు, మెరుగైన పర్యవేక్షణ, పారదర్శకత పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యాలయం ద్వారా మిషన్ విభాగాల మధ్య సమన్వయం బలోపేతం కావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా అమలు కావచ్చని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ స్థాయి అధికారులు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మొబైల్ నెట్ వర్క్ సమస్య పరిష్కరించాలి.

– కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**అంకుశం న్యూస్ నంద్యాల డిసెంబర్ 4:** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం పరిధిలోని ప్యాపిలి, బేతంచెర్ల, డోన్ మండలాల్లో వేలాది కుటుంబాలు తీవ్రమైన మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఎదుర్కొంటున్నాయని, ఈ సమస్య కు పరిష్కారం చూపాలని కోరుతూ గురువారం న్యూ ఢిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కు ఆయన కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ప్యాపిలి, భేతంచెర్ల, డోన్ మండలాల్లోని వేలాది కుటుంబాలు తీవ్రమైన మొబైల్ నెట్ వర్క్ సమస్యను ఎదుర్కొంటున్నారని, మా ప్రజల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రి దృష్టికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తీసుకెళ్లారు. ఎంపీ శబరి విన్నపాన్ని కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె చెప్పారు.

## మన సంస్కృతిలో చేనేత వృత్తులు ప్రధాన భూమిక పోషిస్తాయి

**హైదరాబాద్ :** మన చేనేత కళలను మనం పరిరక్షించుకోవాలని, భారతీయ సంస్కృతిలో చేనేత వృత్తులు ప్రధాన భూమిక పోషిస్తాయని తెలంగాణా హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ అన్నారు. గలశ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ పేరిట ఏర్పాటుచేసిన సిల్క్ ఎగ్జిబిషన్ ను ఆమె ప్రారంభించారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీలోని చీరలు కళాత్మక నైపుణ్యానికి, నాణ్యమైన పట్టు ఉత్పత్తులకు వేదికగా నిలుస్తాయని అన్నారు. దేశంలో 14 రాష్ట్రాలకు చెందిన చేనేతకళాకారుల ఉత్పత్తులను తిలకించి వారిని అభినందించారు. ఇక్కడి చీరలు మహిళలకు ఆకట్టుకుంటాయని, చేనేతకారులకు ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని, ఇండియన్ సిల్యాలరీలో చీరలను మహిళలు సందర్శించి చేనేతకారుల పనితీరును తిలకించాలని కోరారు. దేశంలోని అన్నిప్రాంతాల చేనేతకారులకు ఒకచోట చేర్చి వారి ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, వినయ్ కుమార్ లను ప్రశంశించారు. రానున్న క్రిస్మస్, సంక్రాంతి, పలు శుభకార్యాలకు అనువుగా పోచంపల్లి, మదనపల్లి, గద్వాల, వెంకటగిరి, చెందేరి, ఇక్కత్, బెనారస్, కొలకతాతో పాటు పలు నగరాలకు చెందిన విభిన్నమైన, అరుదైన చీరలను స్టాల్స్లో ఏర్పాటుచేశామన్నారు. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ సహకారంతో చేనేతకారుల ఉత్పత్తులను ఈ ఎగ్జిబిషన్ లో 80 స్టాల్స్ వినియోగదారులకు ఈనెల 10వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## కాటేడాన్‌లో బీఆర్ఎస్ నేతల పర్యటన

**రంగారెడ్డి :** రాజేంద్రనగర్ పరిధి కాటేదాన్ పారిశ్రా మికవాడలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మంచి రెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డిలు పర్యటించారు. కార్మికులతో ముఖా ముఖి అయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సబితారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ చట్టంతో వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. పారిశ్రామిక భూములను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని అన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజును 30 శాతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామనడం దుర్మార్గమైన చర్య.